# జాలిగుండె

యం. అంకమరాజు

అభిరాము డంటే అందరికీ హడల్. ఆ చుట్టుపట్లపల్లెల్లో గజదొంగ అని అతని పేరు మారుమ్రోగుతోంది. యమునిబొమ్మను చూసేవుంటారు. అభిరాము డంటే అదే పోలిక అనుకోండి. కాని వూరూరా అతణ్ని గురించి చెప్పుకోనేటప్పుడు అనుకొనేవారు, "అతనిది జాలిగుండె" అని.

అభిరాముడు దొంగతనం చేశా డంటే ముందు హెచ్చరిక చేసేవా డట. కాని ఒక్కరూ అతన్ని పట్టుకొన్న పాపాన పోలేదు. అతన్ని గురించి పోలీసులకు యెన్నో రిపోర్టులు పోయాయి. వారూ విశ్వప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

ఒకనాడు నలుగురు పోలీసులు అభిరాముణ్ణి వెంబడించారు. ఎటు పారిపోవడానికీ పాలుపోలా అభిరాముడికి. సందులు,గొందులూ తిరిగి వారికంటబడకుండా ఒక గోడ దూకి ఒక యింట్లో దూరాడు. ఆ యింటిగోడకు పిడకలు కొట్టుతున్న యింటి ముసలామె దూకిన చప్పుడు విని అదిరిపడి "యెవ రక్కడ?" అన్నది. అభిరాముడికి గుండె నీరయింది. చేసేదిలేక అవ్వ దగ్గరకు పోయి "అవ్వా! నేను అభిరాము డనే దొంగను. నలుగురు పోలీసులు నన్ను తరుముకొచ్చారు. వారుచూడకుండా గోడయెక్కి యింట దూకేశాను. బైట వారు నాకోసం వెతుకుతున్నారు. యిప్పట్లో వారి బారి నుండి నువ్వే నన్ను కాపాడాలి" అని ఆమె కాళ్లుపట్టుకున్నాడు. ఆ యవ్వ హృదయం కరుణతో ద్రవించింది. ఎలాగైనా ఆ శరణార్థుని కాపాడలని నిశ్చయించుకొన్నది. ఇదేసమయంలో పోలీసులు తలుపు తెరువమని దబదబా బాదారు. తటాలున ఆమె కొక యోచన తట్టింది. గాదిమూతతీసి అభిరాముణ్ని అందులో దింపి మళ్లీ మూత పెట్టింది.

తరువాత వెళ్లి తలుపుతీసింది. వెంటనే నలుగురు పోలీసులు లోనికొచ్చారు. ఆ నలుగురిలో ఆమె కొడుకున్నాడు. "అమ్మా! ఒక దొంగ లోనికి వచ్చాడు. చూశావా?" అని ప్రశ్నించాడు కొడుకు.

"నే నిక్కడనే ఉన్నాను. నాకు తెలిసి యెవ్వరు లోపలికి రాలేదు నాయనా"యని అవ్వజవాబు చెప్పింది.

ఆరోజు రాత్రి డ్యూటీనుండి తిరిగి వచ్చాడు కొడుకు. భోజనంవద్ద కూర్చున్నప్పుడు తల్లి అడిగింది "నాయనా! యింకా యెన్నిదినములు నా కీశ్రమ? ఏదో పెండ్లి చేసుకొని నీకూ నాలుగు కాయలు కాస్తే నేను కండ్లార చూద్దామనుకుంటున్నాను. నీవుమాత్రం యే చింతా లేనట్లున్నావు" అని నిష్ఠూరంగా అడిగింది.

"అమ్మా! అభిరాముణ్ని నేను పట్టానంటే నాకు తప్పకుండా సబ్ ఇన్‌స్పెక్టరుగా ప్రమోషనవుతుంది. అప్పుడు మనంకోరిన కోరికలన్నీ నెరవేరుతాయ్. లేకుంటే సవ్యంగా వుండదు" అన్నాడు కొడుకు.

"నీ యిష్టం నాయనా! నేను చెప్పాలిసింది చెప్పాను" అన్నది ముసలమ్మ.

ఇదంతా వింటూవున్న అభిరాముడు ఆమె దయార్ద్ర హృదయానికి విస్తుపోయాడు. ఉదయాన్నే ఆమె అతణ్ని జాగ్రత్తగా వెళ్ళమని చెప్పి విడిచిపెట్టింది.

మరునాడు ఉదయం పది గంటలైంది. ఊరూరా కొండనిప్పు ప్రాకినట్లు ప్రాకింది వార్త "అభిరాముడు పట్టుబడ్డాడని". ముసలామె "అయ్యో పాపం!" అని చింతించింది.

ఆరాత్రి భోజనమునకు వచ్చినపుడు కొడుకు సంతోషముతో

బెంగుళూరు, గాంధీనగరంలోని ప్రఖ్యాత
తాజ్ మహల్ హోటల్‌లో
మకాం చేయండి
★
శ్రేష్టమైన వంటకములు, చక్కగా అలంకరింపబడిన గదులు,
గదుల నానుకునే బాత్ రూములు.

చెప్పాడు: "అమ్మా! అభిరామణ్ని నేను పట్టేశాను. నాకు సబ్ ఇన్‌స్పెక్టరుగా ప్రమోషన్ వచ్చింది. యింక నీవు చెప్పినట్లు పెండ్లి చేసుకుంటాను."

కాని ఆ తల్లి హృదయంలో కొడుకు సబ్ యిన్‌స్పెక్టరయ్యాడనే సంతోషం ఒకప్రక్క, అభిరాముడు పట్టుబడ్డాడనే దుఃఖ మొకప్రక్క పెల్లుబికినాయ్.

* * *

మరునాటి వుదయానికల్లా అభి


# ఇప్పుడే మలేరియాను ధ్వంసము చేయుడు

## నిశ్చయముగా-నిరపాయముగా-చవకగా

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును

మలేరియాయొక్క ఈ లక్షణములు గమనించండి:

మొదట చలిచే వణికించును,
జ్వరము తగిలి చెమటలు పోయును.
దేహమంతటా నొప్పులుగా యుండును.
ఈ లక్షణములున్నచో వెంటనే
వైద్యునివద్దకు వెళ్లండి.

మలేరియా మరణాంతకమైనది

ఎల్లప్పుడు భోజనానంతరము గ్లాసు నీళ్లతో 'పాలుడ్రిన్' సేవించవలయును

వయస్కులకు, 12 యేండ్లకు మించిన వారికి, ఒక మాత్ర
6 నుండి 12 యేండ్లలోగల పిల్లలకు, అర్ధమాత్ర
6 యేండ్లు మించని పిల్లలకు: పావుమాత్ర

ప్రతి దినం జ్వరం తగ్గువరకు.

ICI

ICP 179

రాముడు జైలుకమ్ములు వూడబెరికి పుడాయించాడని విని అందరూ నోర్లు నొక్కుకున్నారు. కాని మునలామె మనస్సు తేలికపడింది. వంతోషంతో తిన్నె మద్దకు వచ్చి చూసేసరికి ఒక కాగితం కనపడ్డది. దానిని తీసి చూసేసరికి ఇలావుంది:

"ఆపద సమయంలో ఆదరించి కాపాడిన అమ్మగార్కి నమస్కారములు; ఇక్కడనుంచి వెళ్ళినది మొదలు నా మనస్సు మీకు ప్రత్యుపకారం చేయులేనందుకు తల్లడిల్లింది. నేను ఈ చిన్న ఉపకారం మాత్రం చేయగలిగాను. ఆ రాత్రి మా కుమారుడు చెప్పినట్లు అతని చేతికే పట్టుబడి అతనికి ప్రమోషన్ ఇప్పించగలిగాను. ఇంక అతనికి మీ అభీష్టంప్రకారం పెండ్లి చేయగలరని నమ్ముతున్నాను— మీ విధేయుడు అభిరాముడు."

★

# సమదృష్టి

అశోక చక్రవర్తి బౌద్ధమత ప్రభావానికి లోనైన రోజులవి. బౌద్ధ భిక్షుకులను కేవలం భగవత్స్వరూపులని భావించి, వాళ్ళు కెదురైనప్పుడు సాష్టాంగ నమస్కారం చేసేవాడు చక్రవర్తి. పుట్టుపూర్వోత్తరాలు తెలియని భిక్షుకులకు, విశాలసామ్రాజ్యాన్ని పరిపాలించే అశోక చక్రవర్తి ఆవిధంగా నమస్కరించడం ఇష్టం లేకపోయింది కొందరు మంత్రులకి.

ఇలా వుండగా ఒకరోజున యశుడనే మంత్రి వుండబట్టలేక, "మహా ప్రభూ; రాజాధిరాజులైన తమరు, హీనకులజులైన ఈ భిక్షుకులకు శిరస్సు వంచి నమస్కరించడం మాకే సిగ్గుగా వుంది" అన్నాడు. చక్రవర్తికి పట్టరానంత కోపం వచ్చింది ఈ మాటలు వినగానే. కాని ఆ కోపం పైకి ప్రకటించకుండా చరచరా నడచి వెళ్ళిపోయాడు.

కొద్ది రోజుల తరువాత తన మంత్రుల్ని పిలిచి "ఈరోజున రెండు వందల జంతువుల తలలు కావాలి. అందులో ఒక మనిషితల కూడా వుండాలి. ఎన్ని పనులున్నా మాని, ఈ పని ముందర చూడండి. వెళ్ళండి!" అని ఆజ్ఞాపించాడు. ఇలాంటి హిరణ్యాక్షవరాలకి అలవాటుపడ్డ మంత్రులు మారుమాటాడకుండా వెళ్ళిపోయారు.

అంగ్లం : సుజిత్కుమార్ ముఖోపాధ్యాయ
అనువాదం : పి. ఎస్. గోపాల్

మంత్రులు తెచ్చిన వివిధ మృగాల తలలు మంత్రులకి పంచి, వీటిని పట్టణవీధులలో ప్రజలకి అమ్ముకురండి అన్నాడు చక్రవర్తి. ఆవిధంగానే అందరు మంత్రులూ తమతమ వంతుకు వచ్చిన తలలు అమ్మి చక్రవర్తి దర్శనానికి వచ్చారు. కాని యశుడు మాత్రం తన వంతుకు వచ్చిన మనిషి తలని అమ్మలేకపోయాడు. భయపడుతూ చక్రవర్తి ఎదుట నిలబడ్డాడు యశుడు. తన వంతుకు వచ్చిన మనిషి తలని అమ్మలేకపోయానని కంపితస్వరంతో చెప్పాడు.

"ఒకవేళ ప్రజలు ఆ తలని డబ్బు చెల్లించి కొనడానికి సందేహిస్తే, ఊరికే ఇవ్వలేకపోయావా" అన్నాడు చక్రవర్తి.

యశుడు ఆ తలని తిరిగి రాజవీధికి తీసికెళ్ళి "ఈ తల కావలసినవాళ్ళు ఊరికేనే తీసుకోవచ్చు" అని ప్రకటించాడు. కాని ప్రజలు ఆ ప్రాంతానికేనా రాక, దూరదూరంగా తొలగిపోసాగారు. హతాశుడై యశుడు చక్రవర్తి దగ్గరకి వచ్చి—"ఆవుల, జింకల, మేకల, లేళ్ళతలలు ఎంతో ఉత్సాహంతో కొన్న ప్రజలు మనిషి తలని ఊరికే ఇచ్చినా తీసికోడానికి ఇష్టపడటం లేదు ప్రభూ" అన్నాడు.

ఎందుచేత? అన్నాడు చక్రవర్తి.

"దీన్ని చూడగానే భయం, రోత పుట్టించడంవల్ల."

"ఈ ఒక్క తలేనా, ఏ మనిషి తలైనా అంతేనా?"

"ఏ మనిషి తలైనా అంతే, ప్రభూ."

"నా తల?" అన్నాడు చక్రవర్తి మెల్లగా.

యశుడు నిరుత్తరుడై నిలుచుండిపోయాడు. కాని చక్రవర్తి తిరిగి అదే ప్రశ్న వేశాడు.

"ప్రభూ, నేనా ప్రశ్నకి సమాధానం చెప్పడానికి సాహసించలేను" అన్నాడు యశుడు.

"యశా, నీవేమీ భయపడ నక్కరలేదు. నీ ప్రాణాలకి అభయం